



నంద్యాలలో ఊరేగింపుగా గణనాథులు

- నంద్యాలలో యువకుల కేరింతలు, నృత్యాల మధ్య సాగిన శోభయాత్ర
- వినాయక ఘాట్ వద్ద భక్తిశ్రద్ధలతో నిమజ్జనం
- ప్రారంభించిన మంత్రి, కలెక్టర్, ఎస్పీ

వినాయకా.. వీడ్కోలిక

నంద్యాల ఎడ్యుకేషన్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో ఐదు రోజుల పాటు భక్తుల నుంచి విశేష పూజలందుకున్న గణనాథునికి ఆదివారం అత్యంత వైభవంగా వీడ్కోలు పలికారు. డప్పుచప్పుల హోరు, యువకుల నృత్యాలు, కోలాటాలు, పిల్లల కేరింతల, మహిళల మంగళహారుతుల మధ్య శోభాయాత్ర అత్యంత శోభాయమానంగా జరిగింది. బోలో గణేశ్ మహరాజ్‌కీ జై నినాదాలతో పురవీధులు మార్మోగాయి. చిన్నచెరువు వినాయక ఘాట్ వద్ద గణేశ్ మహోత్సవ కేంద్ర సమితి సభ్యుల సహకారంతో అన్నిశాఖల అధికారుల సమన్వయ సహకారాలతో ఘాట్ వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు తీసుకున్నారు. న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్‌ఎండీ ఫరూక్, కలెక్టర్ రాజకుమారి, ఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా వినాయక ఘాట్‌కు చేరుకుని ఉత్సవాలను ప్రారంభించారు. వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మత సామరస్యానికి ప్రతీకగా నిలిచేలా ఘాట్ వద్ద జెండా ఎగురవేసి భక్తి పారవశ్యాన్ని నింపారు. మంత్రి మాట్లాడుతూ నంద్యాల జిల్లా మత సామరస్యానికి ప్రతీకగా గణేశ్ ఉత్సవాలు నిలుస్తున్నాయన్నారు. ఇలాంటి కార్యక్రమాలతో భక్తిపారవశ్యంతో పాటు ఒకరినొకరి మధ్య స్నేహద్భావ వాతావరణం ఏర్పడుతుందన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ పట్టణంలో ప్రతి ఒక్కరూ కులమతాలకు అతీతంగా పూజల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. చిన్నచెరువులో 600 విగ్రహాలను నిమజ్జనం చేసినట్లు తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా బందోబస్తు నిర్వహించారు. నంద్యాల, బనగానపల్లె, డోన్, శ్రీశైలం, నందికొట్కూరు, పాణ్యం, ఆళ్లగడ్డ నియోజకవర్గాల్లో నిమజ్జనాన్ని నిర్వహించారు.

నిమజ్జనానికి పటిష్ట బందోబస్తు: ఎస్పీ

నంద్యాల రూరల్/టౌన్: పట్టణంలో వినాయక నిమజ్జనానికి గట్టి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా పేర్కొన్నారు. పట్టణంలో ఆదివారం నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. బందోబస్తుకు ఇద్దరు డీఎస్పీలు, 13 మంది సీఐలు, 20 మంది ఎస్ఐలు, 500 మంది పైగా పలు రకాల పోలీస్ సిబ్బందిని బందోబస్తు చేపట్టినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నామన్నారు.

నృత్యాలు, డప్పు వాయిద్యాలు, కోలాటాల మధ్య ఊరేగింపు

నంద్యాల హాస్పిటల్: పట్టణంలోని విగ్రహాలన్నీ కల్పనాసెంటర్‌నుంచి బంగారు అంగళ్లవీధి గుండా గాంధీ చౌక్ చేరుకొని అక్కడి నుంచి నేరుగా చిన్నచెరువు కట్టపై ఏర్పాటు చేసిన వినాయక ఘాట్‌కు చేరుకున్నాయి. గాంధీచౌక్‌లో ఏర్పాటు చేసిన కేంద్ర గణేశ్ మహోత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసిన సభా వేదికపై గణేశ్ విగ్రహ ప్రతిష్ఠ నిర్వాహకులకు ప్రత్యేకంగా మెమెంటోలు అందజేశారు. కేంద్ర గణేష్ మహోత్సవ సమితి సభ్యులు ఆహ్వానం పలుకుతూ గణనాథులను నిమజ్జనానికి సాగనంపారు. ఆదివారం సాయంత్రం ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, ఆర్డీవో విశ్వనాథ్, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి, గంగిశెట్టి శ్రీధర్, రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డా.రామకృష్ణారెడ్డితో పాటు అధికారులు పాల్గొన్నారు. గణేశ్ విగ్రహాల ముందు గోవిందపల్లె గ్రామానికి చెందిన మహిళల కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. డప్పు వాయిద్యాలతో మహిళలు, చిన్నారులు, యువత నృత్యాలతో గణనాథులను ఊరేగింపుగా తీసుకువెళ్లారు. గణనాథులను తిలకించేందుకు ప్రజలు పురవీధుల్లో తండోపతండాలుగా నిలిచిఉన్నారు. గాంధీచౌక్ గణనాథులు, ప్రజలతో కిక్కిరిసిపోయింది.



డోన్‌లో వినాయక నిమజ్జనం



పర్యవేక్షిస్తున్న మంత్రి, కలెక్టర్, ఎస్పీ



నంద్యాలలో నిమజ్జనం చేస్తున్న కలెక్టర్, ఎస్పీ



పెండేకంటినగర్‌లో కోలాటం నిర్వహిస్తున్న కళాకారులు



నంద్యాలలో కోలాట నృత్యం



నంద్యాలలో సభావేదికపై బాలికల నృత్యం



నంద్యాల టెక్కెలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న టీడీపీ నాయకులు ఎన్ఎండీ ఫిరోజ్



నందికొట్కూరు: నిమజ్జనానికి వెళ్తున్న గణనాథులు



బనగానపల్లె: వివిధ వేషధారణలతో కర్ణాటక జిల్లా చిత్రదుర్గ కళాకారులు



నంద్యాలలో వినాయక ఘాట్ వద్ద సందడి

తిరుపతికి వారాంతపు రైలు

- నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి



నంద్యాల రూరల్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి) : నంద్యాల మీదుగా తిరుపతి పుణ్యక్షేత్రంనకు వారాంతపు ఎక్స్‌ప్రెస్ రైలు సెప్టెంబరు 9న ప్రారంభం కానున్నట్లు నంద్యాల ఎంపీ, లోక్‌సభ ఫ్లోర్ లీడర్ బైరెడ్డి శబరి తెలిపారు. ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ చర్లపల్లి ఎక్స్‌ప్రెస్ రైలు నెంబర్ 07013 చర్లపల్లిలో 9న మంగళవారం రాత్రి గం 9.10 కి బయలుదేరి నల్గొండ, పిడుగురాళ్ల మార్కాపురం గిద్దలూరు మీదుగా నంద్యాలకు ఉదయం 5.30 గంటలకు చేరుకుంటుందన్నారు. 5.35గంటలకు నంద్యాల నుంచి బయలుదేరి కోవెలకుంట్ల మీదుగా తిరుపతికి వెళ్తుందన్నారు. రైలు నెం07014 బుధవారం సాయంత్రం 4.40గంటలకు తిరుపతి నుంచి బయలుదేరి నంద్యాలకు రాత్రి 10.25 గం టలకు చేరుకుని గురువారం ఉదయం 8.00 గంటలకు చర్లపల్లికి చేరుకుంటుందన్నారు. ఎక్స్‌ప్రెస్ రైలు సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ నెలలో మొత్తం 12 టిప్పులు తిరగనున్నట్లు తెలిపారు.

డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

- ఈగల్ ఐజీ ఆకె రవికృష్ణ



కర్నూలు హాస్పిటల్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): డ్రగ్స్ రహిత సమాజమే మన లక్ష్యమని ఈగల్ ఐజీ ఆకె రవికృష్ణ అన్నారు. ఆదివారం ఆయన నగరంలో విలేకరులతో మాట్లాడారు. మీప్రాంతంలో గంజాయి, డ్రగ్స్ కనిపిస్తే ప్రతి తల్లి దీన్ని గమనించాలని, వెంటనే టోల్ ఫ్రీనెంబర్ 1972కు ఫోన్ చేయాలన్నారు. ఇందుకు ప్రతి తల్లి బాధ్యత తీసుకోవాలన్నారు. ఇటీవల ఆపరేషన్ సేవ్ క్యాంపస్ పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల సరిహద్దులో ఉన్న పొగాకు ఉత్పత్తుల, షాపులపై నిఘా పెట్టామన్నారు. ఆపరేషన్ సేవ్ పేరుతో25వేల విద్యాసంస్థల్లో పొగాకు, నికెటిన్, ఇతర డ్రగ్స్ అమ్మకాలు జరగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. సమష్టి కృషితోనే డ్రగ్స్‌ను పారదోలుతామన్నారు. ఈగల్ టీం గంజాయి స్మగ్లర్ల ఆస్తులను జప్తు చేస్తామని హెచ్చరించారు. గంజాయి నిర్మూలనకు కృషి చేసినందుకు నేషనల్ హెల్త్ మిషన్ నుంచి ప్రశంసలు అందాయన్నారు.

ప్రజాధనం... తుప్పుపడుతోంది

- ఆదోనిలో రూ.33 కోట్లతో మెగా షాపింగ్ కాంప్లెక్స్
- వ్యాపారుల 'గుడ్ విల్' డబ్బుతో నిర్మాణానికి శ్రీకారం
- పునాదులతో ఆపేసిన వైనం
- 'తుప్పు'పడుతున్న పిల్లర్ల ఇనుప కడ్డీలు
- పాలకుల నిర్లక్ష్యం.. ప్రజలు, వ్యాపారులకు శాపం

అభివృద్ధే లక్ష్యం అంటూ గొప్పలు చెప్పే పాలకుల మాటలు నీటి మూటలవుతున్నాయి. వారి నిర్లక్ష్యం.. అధికారుల అలసత్వం కారణంగా ప్రజాధనం 'తుప్పు'పడుతోంది. ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడంతో రూ.కోట్లు ప్రజా ధనంతో చేపట్టిన వివిధ నిర్మాణాలు అసంపూర్తిగా ఆగిపోయాయి. ఎండలకు ఎండుతూ.. వర్షాలకు తడిసిపోతున్న పిల్లర్ల ఇనుప కడ్డీలు నాణ్యత దెబ్బతిని పటుత్వం కోల్పోతున్నాయి. ఇందుకు నిదర్శనం ఆదోని పట్టణంలో రూ.33 కోట్లతో చేపట్టిన 'మెగా షాపింగ్ కాంప్లెక్స్'. రాయలసీమలోనే అతిపెద్ద మున్సిపల్ షాపింగ్ కాంపెక్స్ అది. పట్టణానికే ఐకానిక్‌గా నిలుస్తోంది. ప్రతి పైసా వ్యాపారులు 'గుడ్ విల్' రూపంలో చెల్లించే డబ్బే. ఏడాదిన్నరగా నిర్లక్ష్యంగా వదిలేయడంతో ఇనుప కడ్డీలు తుప్పు పడుతున్నాయి. అందుకు ఎవరిది తప్పు..? అప్పులు చేసి గుడ్ విల్ చెల్లించిన వ్యాపారులు వడ్డీలు చెల్లించలేక ఆర్థికంగా నష్టపోతున్నారు. అదే క్రమంలో అద్దె రూపంలో మున్సిపాలిటీ ఏడాదికి రూ.7-8 కోట్లకు పైగా నష్టపోతున్న తీరుపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం. వివరాలు 5వ పేజీలో



ఆదోనిలో అసంపూర్తిగా ఆగిపోయిన మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్

భక్తులతో శ్రీశైలం కిటకిట



క్యూలైన్‌లో దర్శనానికి వెళ్తున్న భక్తులు

నంద్యాల రూరల్/ టౌన్, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): శ్రీశైల మహాక్షేత్రం భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం సెలవురోజు కావడం, గణేశ్ నవరాత్రులను పురష్కరించుకొని ఐదోరోజు నిమజ్జనోత్సంలో పాల్గొన్న భక్తులు స్వామికార్యం స్వకార్యంలో భాగంగా దైవదర్శనానికి వచ్చారు. శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లకు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివనామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. రాత్రి భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల పల్లకీ ఉత్సవాన్ని నిర్వహించారు. నిత్య కళారాధనలో భాగంగా చేపట్టిన ప్రదర్శనలు ఎంతో అలరించాయి. ఆలయ దక్షిణ మాడవీధిలోని కళారాధన వేదికపై విజయవాడకు చెందిన లాస్య కూచిపూడి ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో చేసిన వినాయకశబ్దం, సిద్ధివినాయకకౌత్వం వంటి పలు నృత్య ప్రదర్శనలు ప్రదర్శనలు అలరించాయి.



టికెట్ కౌంటర్ వద్ద బారులుదీరిన భక్తులు

శ్రీశైలంలో ముమ్మరంగా విద్యుదుత్పత్తి

డ్యాంలో నీటినిల్వ సామర్థ్యం 202 టీఎంసీలు

శ్రీశైలం, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): శ్రీశై లం కుడి, ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రాల్లో గడిచిన 24 గంటల్లో 32.135 మిలియన్ యూనిట్ల విద్యుదుత్పత్తి చేసి గ్రిడ్‌కు అనుసంధానం చేశారు. శ్రీశైలం డ్యాంకు వరద పెరగడంతో జలాశయం ఇంజనీర్లు ఆదివారం సాయంత్రానికి 10గేట్లను ఒక్కొక్కటి పది అడుగుల ఎత్తు మేర ఎత్తి నీటిని విడుదల చేశారు. జలాశయం స్పిల్‌వే గుండా 2,69,730 క్యూసెక్కులు సాగర్‌కు సాగనంపుతున్నారు. శ్రీశైలం డ్యాం నీటిమట్టం 882 అడుగులుగా ఉండగా, నీటినిల్వ సామర్థ్యం 202టీఎంసీలుగా నమోదైంది. ఎగువ పరివాహక ప్రాంతమైన జూరాల స్పిల్‌వే, విద్యుత్ ఉత్పత్తి, సుంకేసుల నుంచి మొత్తం 2,60,020 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో వచ్చి చేరుతుందన్నారు. వరదతో శ్రీశైలం డ్యాం జలకళను సంతరించుకుంది.



శ్రీశైలం డ్యాం నుంచి 10 గేట్ల ద్వారా నీటి విడుదల

'సీమ' కళాకారులకు ప్రోత్సాహకాలు

- తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో టీజీవీ కళాక్షేత్రానికి స్థానం అరుదైన గౌరవం
- రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్

పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గం ఎన్నిక

5

నేటి నుంచి ఉల్లి కొనుగోలు ప్రారంభం

కర్నూలు అగ్రికల్చర్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): కర్నూలు మార్కెట్‌యార్డులో సోమవారం నుంచి ఉల్లి కొనుగోలు ప్రారంభించాలని కలెక్టర్ రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. ఆదివారం మార్కెటింగ్, హార్టికల్చర్, మార్క్‌ఫెడ్, కర్నూలు మార్కెట్ యార్డు సెక్రటరీతో ఉల్లి కొనుగోలు అంశంపై కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటం ఉల్లికి రూ.1,200 చెల్లించేలా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. అధికారులంతా సమన్వయంతో కమిటీలుగా ఏర్పడి ఎలాంటి అవాంతరాలు లేకుండా ఉల్లి కొనుగోలు ప్రారంభించాలని స్పష్టంచేశారు. మార్కెట్ యార్డులో ప్రస్తుతం ఎంత ఉల్లి ఉంది, సోమ, మంగళవారానికి ఎంత రావచ్చని కలెక్టర్ మార్కెట్ యార్డు సెక్రటరీ జయలక్ష్మితో ఆరాతీశారు. ప్రస్తుతం 110 క్వింటాళ్లు మాత్రమే యార్డులో అమ్మకానికి రైతులు తెచ్చారని, సోమవారం 1200 నుంచి 1500 క్వింటాళ్ల ఉల్లి మార్కెట్ యార్డుకు రావచ్చని ఆమె కలెక్టర్‌కు వివరించారు. సమావేశంలో జేసీ డా.బి.నవ్య, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రామాంజనేయులు, మార్క్‌ఫెడ్ డీఎం రాజు, మార్కెటింగ్ శాఖ ఏడీ నారాయణమూర్తి ఉన్నారు.

ప్రజాధనం.. తుప్పు పడుతోంది



ప్రమాదకరంగా మారిన పునాది గుంతలు

కర్నూలు, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ఆంధ్ర ముంబైగా ఘనకీర్తి సొంత చేసుకున్న ఆదోని పురపాలక సంఘానికి 160ఏళ్ల చరిత్ర ఉంది. ప్రజా ప్రతినిధుల రాజకీయ స్వార్థం.. స్వలాభాపేక్షే తప్పా ప్రజా సంక్షేమం, పట్టణ పురోగతి పట్టించుకోడం లేదనే విమర్శలున్నాయి. ప్రభుత్వ నిధులు తీసుకురాకపోగా.. వ్యాపారుల 'గుడ్ విల్' డబ్బు రూ.33కోట్లతో చేపట్టిన మెగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాలు ఏడాదిన్నరగా పునాదుల్లో (ఫౌండేషన్ ఫూటింగ్) ఆగిపోయినా పట్టించుకున్న నాథుడే కరువయ్యారు. ఫలితంగా పిల్లర్ల నిర్మాణాల కోసం వినియోగించిన ఇనుప కడ్డీలు (స్టీల్) ఎండలకు ఎండుతూ.. వానాలకు నానుతూ నాణ్యత దెబ్బతింటుంది.

1.69 ఎకరాల విస్తీర్ణంలో..

పట్టణ నడిబొడ్డున ఉన్న పాతబస్టాండ్, రిక్రియేషన్ క్లబ్‌కు చెందిన 1.69ఎకరాల విస్తీర్ణంలో మెగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి వైసీపీ హయాంలో శ్రీకారం చుట్టారు. 366షాపులు, మూడు అంతస్తులతో నిర్మించే ఈషాపింగ్ కాంప్లెక్స్ రాయలసీమ మున్సి పాలిటీల్లో అతిపెద్దదని, పట్టణానికి 'ఐకానిక్' కాబోతుందని అంటున్నారు. ఒక్క పైసా కూడా ప్రభుత్వం ఇవ్వడం లేదు. షాపులను బహిరంగ వేలం వేయడం ద్వారా వచ్చే 'గుడ్ విల్' డబ్బుతో నిర్మిణానికి ప్రణాళిక సిద్ధం చేశారు. అంచనా వ్యయం రూ.33కోట్లు ప్రజల నుంచి వచ్చేది. 2022 సెప్టెంబరులో మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. కాంట్రాక్టర్ రాజేంద్రప్రసాద్ టెండరు విలువ రూ.27.89కోట్లకు పనులు దక్కించుకొని ఒప్పందం చేసుకున్నారు.

2023లో ప్రారంభించారు.. 2024లో ఆపేశారు..

2023 సెప్టెంబరులో పనులు చేపట్టారు. మూడు అంతస్తులు, నాలుగు బ్లాకుల్లో నిర్మించే ఈషాపింగ్ కాంప్లెక్స్ తొలి అంతుస్తులోని దాదాపు 76 షాపులు బహిరంగ వేలం నిర్వహిస్తే.. సుమారు రూ.16కోట్లు వరకు గుడ్ విల్ వచ్చింది. అందులో 25శాతం అంటే రూ.4కోట్లు వరకు వేలంలో షాపులు దక్కించుకున్న వ్యాపారులు చెల్లించారు. పనులు మొదలు పెట్టిన కాంట్రాక్టర్ దాదాపు రూ.2.80 కోట్లు పనుల చేశారు. విద్యుత్ హెచ్‌టీ లైన్, ఎల్‌టీ లైన స్తంభాలు, తీగలు పనులకు అడ్డంగా ఉన్నాయని, వాటిని తొలగిస్తే తప్పా పనులు చేయలేనని 2024 జూన్ 11న కాంట్రాక్టర్ లేఖ రాసి పనులు ఆపేశారు. అదే సమయంలో కొలువుదీరిన కూటమి ప్రభుత్వం 25శాతం కంటే తక్కువ పురోగతి ఉన్న పనులు ఆపేయాలని జీవో ఇవ్వడంతో పునాదులతోనే ఆగిపోయింది.



తుప్పుపడుతున్న ఇనుప కడ్డీలు

మామూళ్ల కోసమేనా..?

ఆదోని ఎమ్మెల్యేగా పోటీ చేసిన బీజేపీ నుంచి కూటమి అభ్యర్థి డాక్టర్ పార్థసారథి విజయం సాధించారు. వైసీపీ మున్సిపల్ పాలకవర్గం ఉండడంతో రాజకీయ జోక్యం కారణంగా ఏడాదిన్నరగా పునాదుల్లోనే ఆగిపోయింది. మామూళ్ల కోసమే ముఖ్య ప్రజాప్రతినిధి ఒకరు పనులు ఆపేశారనే ఆరోపణలు లేకపోలేదు. ఈ షాపింగ్ కాంప్లెక్స్ పనులు ప్రారంభంలో అప్పటి ముఖ్య ప్రజాప్రతినిధికి భారీగా మామూళ్లు ముట్టాయని అప్పట్లో ఆరోపణలు వెల్లువెత్తాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక పనులు మొదలు పెట్టేందుకు అనుమతుల కోసం భారీగా డబ్బులు చేతులు మారాయనే ఆరోపణలు ఉన్నాయి.

కోర్టును ఆశ్రయించిన కాంట్రాక్టర్

బిల్లులు చెల్లించాలని కాంట్రాక్టర్ కోర్టును ఆశ్రయించారు. ఈ పనులకు 8వారాల్లోగా బిల్లులు చెల్లించాలని న్యాయస్థానం ఆదేశించింది. బిల్లులు చెల్లిస్తే కాంట్రాక్టరు ఆ డబ్బు తీసుకొని పనులు మొదలు పెట్టారనే కారణంతో ఇంజనీర్లు బిల్లులు చెల్లిండం లేదనే పలువురు పేర్కొంటున్నారు. ప్రజల గుడ్ విల్ డబ్బుతో నిర్మించే ఈ నిర్మాణానికి 25 శాతం జీవో వర్తించదని మున్సిపల్ అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. పనులు మొదలు పెట్టమని ప్రభుత్వం ఆదేశించినా ఆదిశగా చర్యలు శూన్యం. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి అసంపూర్తిగా ఆపేసిన షాపింగ్ కాంప్లెక్స్ పనులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. కాగా వేలలో షాపులు దక్కించుకొని గుడ్‌విల్ చెల్లించిన వ్యాపారులు వడ్డీలు కట్టలేక ఆర్థికంగా నష్టపోతు న్నామని, తక్షణమే పనులు మొదలు పెట్టాలని కోరుతున్నారు. ఈ కాంప్లెక్స్ పూర్తయితే అద్దె రూపేణ మున్సిపాలిటీకి ఏడాదికి రూ.7-8 కోట్లు ఆదాయం వచ్చే అవకాశం ఉంది.

కాంట్రాక్టరుకు నోటీస్‌లు జారీ చేశాం

మెగా షాపింగ్ కాంప్లెక్స్ పనులు మొదలు పెట్టమని ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. తక్షణమే పనులు చేపట్టాలని కాంట్రాక్టర్‌కు నోటీసు జారీచేశాం. బిల్లుల కోసం ఆయన న్యాయస్థానం ఆశ్రయిస్తే, చేసిన పనులకు బిల్లులు చెల్లించమని న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. త్వరలోనే పనులు మొదలు పెట్టేందుకు చర్యలు తీసుకుంటాం.

● కృష్ణ, మున్సిపల్ కమిషనర్, ఆదోని

తుప్పు పడుతున్న పిల్లర్ల ఇనుప కడ్డీలు

మూడు అంతస్తులు, నాలుగు బ్లాకుల్లో నిర్మించే ఆ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంలో భాగంగా పునాదులు తీసి పిల్లర్లు నిర్మించారు. ఫౌండేషన్ ఫూటింగ్ స్థాయిలో పనులు ఆపేయడం, పిల్లర్లపైన దాదాపు 10-15అడుగుల ఎత్తు వరకు ఇనుక కడ్డీలు (స్టీల్) సెంట్రింగ్ పనులు చేసి వదిలేశారు. ఏడాదిన్నర కాలంగా ఎలాంటి పనులు చేపట్టకపోవడంతో ఎండలకు ఎండుతూ, వర్షాలకు తుడుస్తూ స్టీల్ తుప్పు పట్టి నాణ్యత దెబ్బతినే ప్రమాదం లేకపోలేదని ఇంజనీరింగ్ నిపుణులు అంటున్నారు. తుప్పు పట్టిన ఆ ఇనుప కడ్డీలనే ఉపయోగించి పిల్లర్లు, వాటిపై మూడు అంతస్తులు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం సాధ్యమేనా..? అని పలువురు ప్రశ్నిస్తున్నారు. చెన్నైకు చెందిన ట్రిపుల్ ఐటీ కళాశాల నిపుణులతో 'లోడ్ బేరింగ్ కెపాసిటీ' తనిఖీ, పరీక్షలు చేయించి, వారి సూచనల మేరకు నిర్మాణాలు పునఃప్రారంభించాలని కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదాల్లో నలుగురి మృతి

● నంద్యాల జిల్లాలో ముగ్గురు, కర్నూలు జిల్లాలో ఒకరు

ఆళ్లగడ్డ/బనగానపల్లె/నంద్యాల రూరల్/సి.బెళగల్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కర్నూలు జిల్లాలో వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో నలుగురు మృతి చెందారు. నంద్యాల జిల్లాలో ముగ్గురు మృతి చెందగా.. కర్నూలు జిల్లాలో ఒకరు మృతి చెందారు.

ఆళ్లగడ్డలో క్రేన్ కింద పడి..

ఆళ్లగడ్డ పట్టణంలోని పీవీఎస్ గోడౌన్ వద్ద ఆదివారం చోటుచేసుకున్నట్లు టౌన్ ఎస్ఐ నగీనా తెలిపారు. వివరాలు.. దొర్నిపాడు మండలం కొండాపురం గ్రామానికి చెందిన నాగిరెడ్డి(50) ఆళ్లగడ్డలో నివాసముంటూ గోడౌన్ వాచ్ మెన్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకునే వాడు. విధులకు వెళ్తుండగా పీవీఎస్ గోడౌన్ వద్ద ప్రమాదవశాత్తు క్రేన్ టైర్ల కింద పడిపోయాడు. ఇది గమనించని క్రైన్ డ్రైవర్ అలాగే ముందుకు కదలడంతో నాగిరెడ్డి అక్కడికక్కడే మరణించాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

బనగానపల్లె మండలంలో బైక్‌ను ఢీకొన్న కారు

బనగానపల్లె మండలంలో ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొట్టడంతో ఓ యువకుడు దుర్మరణం చెందాడు. ఈ ఘటన పండ్లాపురం సమీపంలోని సుద్ద ఫ్యాక్టరీ వద్ద ఆదివారం చోటుచేసుకున్నట్లు నందివర్గం ఎస్ఐ వెంకటసుబ్బయ్య తెలిపారు. వివరాలు.. బనగానపల్లె మండలం పెద్దరాజుపాలెంకి చెందిన బోయరఘునాథ్ (18) కుటుంబ సభ్యులు పాణ్యం మండలం ఆలమూరులో నివాసం ఉంటున్నారు. బనగానపల్లె నుంచి బైక్‌పై ఆలమూరుకు వెళ్తుండగా పండ్లాపురం సమీపంలోని సుద్ద ఫ్యాక్టరీ వద్ద కారు ఢీకొనడంతో అతడికి తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వాస్పత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

నంద్యాలలో గుర్తు తెలియని వ్యక్తి..

నంద్యాల పట్టణంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతి చెందారు. ట్రాఫిక్ సీఐ మల్లికార్జునగుప్తా తెలిపిన వివరాలివీ.. నూనెపల్లె ఫ్లైఓవర్ కింద శనివారం అర్ధరాత్రి గుర్తుతెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వివరాల కోసం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ట్రాఫిక్ సీఐ సూచించారు.

సి.బెళగల్ మండలంలో బుక్‌కీపర్..

సి.బెళగల్ మండలంలోని పోలకల్లు గ్రామానికి చెందిన బుక్ కీపర్ అరుణమ్మ అనే మహిళ రోడ్డు ప్రమాదం లో ఆదివారం మృతి చెందింది. పోలకల్లు నుంచి భర్త వెంకటేశ్వర్‌రెడ్డి కలిసి కర్నూలుకు వస్తుండగా మార్గమధ్యంలో పెద్దపాడు దగ్గర కారు ఢీకొట్టింది. అరుణమ్మ అక్కడికక్కడే మృతి చెందగా, భర్త తీవ్రంగా గాయాలు కాగా చికిత్స నిమిత్తం కర్నూలు ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు నాగలాపురం ఎస్ఐ శరత్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

అసత్య ప్రచారాలు చేస్తే చర్యలు

● ఆత్మకూరు డీఎస్పీ రామాంజి నాయక్ హెచ్చరిక



పాత్రికేయులతో మాట్లాడుతున్న డీఎస్పీ రామాంజి నాయక్

వెలుగోడు 31 (ఆంధ్రజ్యోతి): వెలుగోడులో గత మూడు రోజుల నుంచి వినాయక నిమజ్జన కార్యక్రమాలకు సంబంధించి అసత్య ప్రచారాలు జరుగుతున్నాయని, సోషల్ మీడియా లో అలాగే అసత్యాలు ప్రచారం చేస్తే చర్యలు తీసుకుంటామని ఆత్మకూరు డీఎస్పీ రామాంజి నాయక్ హెచ్చరించారు. వెలుగోడు పోలీస్ స్టేషన్‌లో ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ నిమజ్జనం సందర్భంగా వచ్చిన సమస్యలను జిల్లా అధికారులు సర్దుబాటు చేశారని అన్నారు. ప్రస్తుతం వెలుగోడులో ప్రశాంత వాతవరణం నెలకొందన్నారు. ఎవరూ ఆవేశాలకు గురి కావొద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ ప్రతి కులమతాలను గౌరవిస్తూ కలసి మెలసి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ సురేశ్ పాల్గొన్నారు.

నేడు సీపీఎస్ ఉద్యోగుల 'చలో విజయవాడ'

విజయవాడ (గాంధీనగర్), ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం 'చలో విజయవాడ' చేపడుతున్నట్లు ఏపీసీపీఎస్ఈఏ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోరుకొండ సతీష్, సీఎం.దాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ ధర్నాచౌక్‌లో నిర్వహించే సభను విజయవంతం చేయాలని ఉద్యోగులకు వారు పిలుపునిచ్చారు.

డీఏ బకాయిలు విడుదల చేయాలి

అమరావతి, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ దినోత్సవం నాటికి ఉపాధ్యాయులకు డీఏ బకాయిలు విడుదల చేయాలని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక గౌరవాధ్యక్షుడు వంటేరు శ్రీనివాసరెడ్డి కోరారు. పీఆర్‌సీ కమిటీని నియమించకపోవడం, కనీసం ఐఆర్ ప్రకటించకపోవడం పట్ల ఉపాధ్యాయ వర్గాలు నిరాశలో ఉన్నాయన్నారు.

పీసీబీలో సీనియర్ ఇంజనీర్ల పదోన్నతులకు లైన్‌క్లియర్

అమరావతి, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ)లో ఆరుగురు సీనియర్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ల పదోన్నతులకు లైన్ క్లియర్ అయ్యింది. శంకర్ నాయక్, శాస్త్రి, నరేంద్రబాబు, సాయినాథ్, మహేశ్వరరావు, శ్రీదేవిలకు చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్లుగా ప్రమోషన్ ఇచ్చేందుకు శాఖాపరమైన పదోన్నతుల కమిటీ సిఫారసు చేసింది. ఈ మేరకు డీపీసీ సిఫారసులను ప్రభుత్వం ఆమోదిస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది.

నోషనల్ ఇంక్రిమెంట్స్ మంజూరు చేయాలి

విజయవాడ (గాంధీనగర్), ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ఈ నెలాఖరుకు నోషనల్ ఇంక్రిమెంట్స్ మంజూరు చేయాలని గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ ఎండీ.జానీపాషా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఉమ్మడి కార్యాచరణ ప్రకటిస్తామని ఒక ప్రకటనలో హెచ్చరించారు.

వ్యక్తిపై దాడి.. నలుగురిపై కేసు నమోదు

కొలిమిగుండ్ల, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మధనంతపురం గ్రామానికి చెందిన సంధ్యగణేష్ అనే వ్యక్తిపై దాడి ఘటనలో అదే గ్రామానికి చెందిన నలుగురిపై ఆదివారం కేసు నమోదు చేసినట్లు సీఐ రమేష్‌బాబు తెలిపారు. పాత కక్షలు మనసులో పెట్టుకొని గణేష్‌పై నాగరి రమేష్, రాకేష్, శ్రీనాథ్, చిన్నకంబగిరి రాముడు అనే వ్యక్తులు దాడి చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

కౌలు రైతు మృతి

దొర్నిపాడు, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొండాపురం గ్రామానికి చెందిన కౌలు రైతు శ్రీనివాసరెడ్డి (56) అనే రైతు ఆదివారం గుండెపోటుతో మృతి చెందాడు. కుటుంబీకులు తెలిపిన వివరాలు.. పదేళ్లుగా పొలాలు కౌలుకు తీసుకొని మినుము తదితర పంటలు సాగు చేసుకుంటూ ఉండేవాడు. ఈ ఏడాది వర్షాలు ఎక్కువై మినుము పంటలో నీరు చేరడంతో పంట దెబ్బతింది. మనస్థాపానికి గురై గుండెనొప్పితో మినుము పొలం వద్దే మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు. టీడీపీ నాయకులు చవ్వ శివకుమార్‌రెడ్డి, సాగునీటి సంఘం అధ్యక్షుడు నాగలింగేశ్వర్‌రెడ్డి, సహకార సంఘ సొసైటీ చైర్మన్ వెంకటేశ్వరమ్మ, పవన్‌కుమార్‌రెడ్డి, అంకిరెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు.

'సీమ' కళాకారులకు ప్రోత్సాహకాలు

● తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో టీజీవీ కళాక్షేత్రానికి స్థానం అరుదైన గౌరవం ● రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్



టీజీ వెంకటేశ్‌ను సన్మానిస్తున్న ప్రముఖులు

కర్నూలు కల్చరల్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): రాయలసీమ కళాకారులకు తగిన ప్రోత్సాహకాలు కల్పిస్తామని రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్ అన్నారు. ఆదివారం రాత్రి నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలో ఏకపాత్రాభినయ పోటీల విజేతలకు బహుమతి ప్రదానం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ కోసం, శనివారం ఉదయం నుంచి ఆదివారం ఉదయం వరకు కొనసాగిన 24గంటల నిర్విరామ పోటీలు, ప్రదర్శనల్లో పాల్గొన్న కళాకారులను, టీజీవీ కళాక్షేత్రం నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేశ్ మాట్లాడుతూ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో టీజీవీ కళాక్షేత్రం స్థానం పొందడం అరుదైన గౌరవంగా భావిస్తున్నామని హర్షం వ్యక్తంచేశారు. ఇటీవల కళాకారులకు ఆదరణ తగ్గిపోతోందని, ప్రభుత్వ పరంగా, వ్యక్తిగతంగా కళాకారులకు ప్రోత్సాహమిస్తామని టీజీ వెంకటేశ్ అన్నారు. కళాకారులకు ఏ అవసరం వచ్చినా టీజీవీ కళాక్షేత్రం ఆదుకుంటుందన్నారు. కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబుయ్య మాట్లాడుతూ టీజీవీ కళాక్షేత్రంలో మూడురోజుల పాటూ ఏర్పాటుచేసిన తెలుగు భాషా దినోత్సవ వేడుకల్లో చివరి రెండు రోజులూ స్ఫూర్తిదాయకంగా సాగాయని అన్నారు. 24 గంటల పాటూ కళాకారులు నిర్విరామంగా ఏకపాత్రాభినయ పోటీల్లో పాల్గొనడం దేశ రంగస్థల చరిత్రలో మరిచిపోలేని ఘట్టమని అన్నారు. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ చైర్మన్ వెంకటాచారి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు ఉన్న 21 దేశాలతోపాటూ, దేశంలోని అన్నిరాష్ట్రాల్లో తమ సంస్థ పనిచేస్తోందని అన్నారు. తెలుగు వారు ఏ రికార్డు సృష్టించిన తమ సంస్థ గుర్తించి ప్రోత్సహిస్తోందని, ఇప్పటివరకు వివిధ అంశాల్లో 123 రికార్డులను ప్రకటించగా, టీజీవీ కళాక్షేత్రంలోని నాటక ప్రదర్శనలు 124వ రికార్డుగా తమ సంస్థలో నమోదైందని తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ రికార్డ్స్ ధ్రువీకరణపత్రం, మెడల్‌లను ఆయన అందజేశారు. ఈ ప్రదర్శనల్లో ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన 81 మంది రంగస్థల కళాకారులు వివిధ పాత్రల్లో అభినయించి మెప్పించారు. డీఈవో శామ్యూల్ పాల్ మాట్లాడుతూ తెలుగు భాష దినోత్సవాన్ని ఇంత ఘనంగా నిర్వహించడం, విద్యార్థులకు బహుమతులు అందజేయడం అభినందనీయమన్నారు. టీజీ వెంకటేశ్, డీఈఓ శామ్యూల్, నాటక పోటీల న్యాయ నిర్ణేతలు జానకి రామ్, ధర్మారావులను, వ్యాసరచన పోటీల న్యాయనిర్ణేతలు డాక్టర్ ఎం. హరికిషన్, డాక్టర్ కర్నాటి చంద్రమౌళిలను, నాటక, వ్యాసరచన పోటీల విజేతలను నగదు బహుమతులు, శాలువా, జ్ఞాపిక, ప్రశంసాపత్రాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కార్యక్రమ కన్వీనర్లు పీవీ గురుమూర్తి, పి. రాజారత్నం, కేవీ రమణ, కదిరి రమేశ్, జీవీ శ్రీనివాసరెడ్డి, గాండ్ల లక్ష్మన్నలతోపాటూ కళాక్షేత్రం కార్యదర్శి సి. యాగంటీశ్వరప్ప, కోశాధికారని కె. రామస్వామి, ఉపాధ్యక్షుడు దాశెట్టి శ్రీనివాసులు పాల్గొన్నారు.



టీజీ వెంకటేశ్‌తో కళాకారులు

మొదటి మూడు బహుమతులు

పత్తికొండకు చెందిన సి.రవికుమార్ చింతామణి నాటకంలో బిల్వమం గళుడు పాత్రవేసి మొదటి స్థానంలో నిలవడంతో రూ.5 వేలు అందజే శారు. మెట్టపల్లికి చెందిన సి.మద్దిలేటి సత్యహరిశ్చంద్ర(వారణాసి) పాత్ర వేసి రెండో స్థానంలో నిలవడంతో రూ.3వేలు అందజేశారు. పరమేశ్ నాయుడుకు సత్యహశ్చంద్ర నాటకంలోని కాటి శ్రీను పాత్రతో మెప్పించి మూడో స్థానంలో నిలిచారు. ఆయనకు రూ.2 వేలు అందజేశారు.

పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గం ఎన్నిక

కర్నూలు కలెక్టరేట్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీ కార్యదర్శుల జిల్లా నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఏపీజీఈఏ జిల్లా అధ్యక్షుడు బంగి శ్రీధర్ బెన్‌హర్, గురుస్వామి, శేషన్న, యశ్వంత్ హాజరయ్యారు. జిల్లా అధ్యక్షుడిగా షేక్షావలి, జనరల్ సెక్రటరీగా అభిషేక్, కోశాధికారిగా శివశంకర్, మహిళా సెక్రటరీలుగా శ్యామల, వెంకటనర్సమ్మ, చంద్రకళ, విమల, గీత, కర్నూలు డివిజన్ సెక్రటరీగా శ్రావణ్ కుమార్, పత్తికొండ డివిజన్ సెక్రటరీగా గోపాల్, అసోసియేట్ ప్రెసిడెంటుగా సంజీవరావు, మురళీధర్, రామకృష్ణ నాయుడు, మీడియా సెక్రటరీగా వెంకటనాయక్, వైస్ ప్రెసిడెంటుగా రాముడు, సోమేష్, వెంకట నాయుడు, నౌసన్న, విజయకుమార్‌ను ఎన్నుకున్నారు.



నూతనంగా ఎన్నికైన పంచాయతీ కార్యదర్శులు, సభ్యులు

నంద్యాల

నంద్యాల, నందికొట్కూరు, శ్రీశైలం, పాణ్యం

క్రీడల అభివృద్ధికి కృషి : మంత్రి ఫరూక్



మంత్రిని కలిసిన క్రీడా సంఘం ప్రతినిధులు

నంద్యాల హాస్పిటల్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): నంద్యాల జిల్లాలో క్రీడల అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర మైనా ర్టీ, న్యాయ శాఖ మం త్రి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. ఆదివారం జిల్లాలోని ఏపీఎస్ఏపీఈ రాష్ట్ర సంఘం చైర్మన్ నిమ్మకాయల సుధాకర్ ఆధ్వర్యంలో రిటైర్డ్ వ్యాయామ అధ్యాపకుడు ఏపీరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దండె నాగరాజు, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయుడు బీహెచ్ విశ్వనాథ్‌లు మంత్రి ఫరూక్‌ను మర్యాద పూర్వకంగా కలిసి ప్రస్తుత సమస్యలను మంత్రి దృష్టికి తీసుకు వెళ్లారు. ఈ సంద ర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభు త్వం క్రీడల అభివృద్ధికి ప్రభు త్వం సహకరిస్తుందన్నారు. యువతకు క్రీడలు మార్గదర్శకంగా ఉండాలని,అలాగే క్రీడా సంఘాలు క్రీడల అభివృద్ధికి కృషిచేయాలని ఆయన సూచించారు.

గౌరు వెంకటరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే జయసూర్య

నందికొట్కూరు, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): నందికొట్కూరు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి జన్మ దినం సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య శుభా కాంక్షలు తెలిపారు. కర్నూలులోని గౌరు నివాసంలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి సమక్షంలో గౌరు వెంకటరెడ్డికి ఎమ్మెల్యే, నియోజకవర్గ టీడీపీ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో నందికొట్కూరు మార్కెట్ యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, డైరెక్టర్ మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, ఆయా మండలాల కన్వీనర్లు పలుచాని మహేశ్వరరెడ్డి, ఖాతా రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గడివేముల: మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం గౌరు వెంకట్‌రెడ్డి జన్మదిన వేడుకలను టీడీనాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. పాణ్యం నియోజకవర్గ టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు కృష్ణయాదవ్, పంట దిలీప్‌కుమార్‌రెడ్డి, మురళీమోహన్ రెడ్డి, హర్షవర్ధన్, ఐటీడీపీ నాయకులు రాజు, విజయ్, దొరస్వామి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

నంద్యాల రూరల్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ కుక్కల బెడద ఎక్కువగా ఉందని, అలాగే నందమూరినగర్, వైఎస్సార్ నగర్‌లలో డ్రైనేజీ కాల్వలు లేక మురికినీరు ఇళ్లలోకి వస్తోందన్నారు. టిడ్కో గృహాలలో నివసిస్తున్న వారికి మౌలిక వసతులు కల్పించాలని కోరారు. వార్డులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించకుంటే మున్సిపల్ కార్యాలయాన్ని దిగ్బంధిస్తామని ఆయన హెచ్చరించారు.

గణపయ్యా.. వెళ్లి రావయ్యా..



వినాయక ఘాట్ వద్ద ఎస్పీ దంపతులు



జూపాడుబంగ్లా: వినాయక నిమజ్జనం వద్ద సీఐ



నంద్యాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న కళాకారులు



నంద్యాలలో యువకుల సందడి

'ఆదిదేవా.. పార్వతీ తనయా.. బొజ్జగణపయ్యా.. సిద్ధిబుద్ధులకు నిలయమా.. ఏకదంతా.. లంబోదరా.. మూషికవాహనా.. వినాయకా.. మా పూజల్లో లోటుపాట్లను మన్నించి మమ్ము చల్లంగా చూడు స్వామీ' అంటూ భక్తులు విఘ్నేశ్వరుడిని వేడుకున్నారు. వినాయక పర్వదినం సందర్భంగా బుధవారం మండపాల్లో ప్రతిష్ఠించిన బొజ్జగణపయ్యలకు భక్తిశ్రద్ధలతో, ఇష్టనైవేద్యాలతో ఘనంగా పూజలు నిర్వహించారు. స్వామివారి విగ్రహాలను ఐదో రోజైన ఆదివారం నిమజ్జనానికి తరలించారు. గణనాథులను గంగమ్మ ఒడికి చేర్చి వీడ్కోలు పలికారు. ఊరేగింపులో సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.. యువత కేరింతలు, బాణసంచా పేలుళ్లు, డప్పు వాయిద్యాలతో ఊరూవాడ దద్దరిల్లాయి. స్వామివారి లడ్డూ వేలం ఉత్కంఠభరితంగా సాగింది. భక్తులు నువ్వానేనా అన్నట్టు పోటాపోటీగా వేలం పాడి స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్నారు. గణనాథుని నిమజ్జనోత్సవంలో ఇంటిల్లపాదీ పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. - ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్



మహానందిలో...



నందికొట్కూరులో..



కొత్తపల్లిలో..



శ్రీశైలంలో..



నందికొట్కూరు: స్వామివారి ఊరేగింపులో భక్తులు



పాణ్యంలో లడ్డూ వేలం



నంద్యాలలో..



పాణ్యంలో..



నందికొట్కూరులో..





నందికొట్కూరులో కోలాటం

స్త్రీశక్తి పథకం మహిళలకు వరం : ఎమ్మెల్యే

ఆత్మకూరు, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న స్త్రీశక్తి పథకం మహిళలకు వరం లాంటిదని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి అన్నారు. ఈ మేరకు ఆదివారం ఆత్మకూరు పట్టణ శివారులోని ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ నందు స్త్రీశక్తి సంబరాల సభ నిర్వహించారు. ముందుగా ఆయన దివంగత ఎన్టీఆర్, బుడ్డా వెంగళరెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అలాగే నూతనంగా డీఎస్సీ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులతో కలిసి చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ పాలనలో సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్‌గా నిలిచాయన్నారు. ప్రత్యేకించి స్త్రీశక్తి పథకం కింద తల్లికి వందనం ద్వారా ఎంత మంది పిల్లలు చదివితే అంత మందికి ఒక్కొక్కరికి రూ.15వేల ఆర్థిక సాయం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు సిలిండర్ల ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో మహాశక్తి పథకం ద్వారా 18 నుంచి 59 ఏళ్లలోపు మహిళలకు నెలకు రూ.1500 సాయం, యువతకు ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగ కల్పన ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇందులో భాగంగానే ఇప్పటివరకు నాలుగు లక్షలు ఉద్యోగాలు ఇచ్చినట్లు వివరించారు. అదేవిధంగా నిరుద్యోగులకు రూ.3వేల భృతి కూడా ఇవ్వనున్నట్లు చెప్పారు. వైసీపీ హయంలో నవరత్నాల పథకాల ద్వారా ప్రజల్ని మోసం చేశారన్నారు. త్వరలోనే అర్హులందరికీ రెండు సెంట్ల ఇంటి స్థలాన్ని మంజూరు చేసి పక్కా గృహాన్ని నిర్మిస్తామని తెలిపారు. అనంతరం శ్రీశైలం నియోజక వర్గంలోని 419 పొదుపు గ్రూపులకు రూ.52.28కోట్ల రుణాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం బీజేపీ ఇన్‌చార్జ్ మోమిన్ షబాన, మాజీ ఎంపీపీలు సీతామహాలక్ష్మి, అన్నారపు సీతమ్మ, సౌజన్య, సుమతి, నాగమణి, మాజీ జెడ్పీటీసీ ఆశ్వరమ్మ, మహాశక్తి కన్వీనర్ మహానంది గంగాదేవి, టీడీపీ ఆత్మకూరు మహిళా విభాగం మండలాధ్యక్షురాలు వెంకట లక్ష్మమ్మ, సభ్యులు సరోజ, తిరుమలదేవి, లక్ష్మీదేవి, జనసేన నాయకురాలు సుకన్య, ప్రవళ్లిక, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి, సొసైటీ చైర్మన్ షహబుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.





పొదుపు సంఘం మహిళలకు చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి.. సదస్సుకు హాజరైన మహిళలు

మహానంది: మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంపై మహానంది మండల మహిళలు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు వారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మె ల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ఇచ్చిన పిలుపులో భాగంగా మండలం నుంచి వందలాదిమంది మహిళలు ఆత్మ కూరులో జరిగే స్త్రీశక్తి కార్యక్రమానికి ప్రత్యేక వా హనాల ద్వారా తరలివెళ్లారు. మాజీ ఎంపీపీ చింతం నాగమణి ఆధ్వర్యంలో మహిళలు ప్రత్యేక వాహనంలో గోపవరం నుంచి బయలుదేరి వెళ్లారు.

నేడు ఎమ్మెల్యే బుడ్డా మహానందికి రాక

శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి సోమవారం ఉదయం మహానందికి రానున్న ట్లు ఆదివారం టీడీపీ నాయ కులు తెలిపారు. మహానంది సమీపంలోని చెంచులక్ష్మిగూడెంను ఎమ్మెల్యే సందర్శి స్తారని వారు పేర్కొన్నారు. అనంతరం కాలనీలోని గిరిజనులకు పింఛన్లను పంపిణీ చేస్తారని తెలిపారు.



గోపవరంలో స్త్రీశక్తి కార్యక్రమానికి వెళుతున్న మహిళలు

టీడీపీ కార్యకర్త మృతి



నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే గిత్తా జయసూర్య

జూపాడుబంగ్లా, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తరిగోపుల గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త పసుపుల యోహాన్ భార్య రత్నమ్మ(36) ఆదివారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతిచెందారు. నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య ఆ గ్రామానికి చేరుకుని మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. మృతదేహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. నివాళి అర్పించిన వారిలో టీడీపీ నాయకులు గిరీశ్వరరెడ్డి, నారాయణరెడ్డి ఉన్నారు.

ఆకతాయిలకు పోలీస్ కౌన్సెలింగ్

మహానంది, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): మహానంది సమీపంలోని ఈశ్వర్‌నగర్ కాలనీకి చెందిన కొంతమంది ఆకతాయిలకు ఆదివారం పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చినట్లు సమాచారం. కాలనీలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం ముందు శనివారం అర్ధరాత్రి ఆ కాలనీకి చెందిన ఆరుగురు యువకులు మద్యం మత్తులో వీరంగం సృష్టించడంతో ఘర్షణ వాతావరణం ఏర్పడినట్లు సమాచారం. ఈ విషయమై ఎస్ఐ రామ్మోహన్‌రెడ్డిని వివరణ కోరగా యువకులను స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చామన్నారు. యువత అల్లర్లు, గొడవలకు పాల్పడితే తగు చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా జీవించాలని ఆయన సూచించారు.

అధ్యాపకుడికి తెలుగు తేజం పురస్కారం



పురస్కారం అందుకుంటున్న రఫీ

నంద్యాల ఎడ్యుకేషన్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): తెలుగు కళలు, సాహిత్యం, తెలుగు భాషా వైభవానికి కృషిచేస్తున్న ప్రైవేట్ కళాశాల అధ్యాపకుడిగా పనిచేస్తున్న నంద్యాలవాసి ఎండీ రఫీకి తెలుగుతేజం పురస్కారం లభించింది. తెలుగు భాషా దినోత్సవ సంబరాల్లో భాగంగా శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా నరసరావుపేటలోని భువనచంద్ర ఆడిటోరియంలో ఆదివారం తెలుగు భాషాభివృద్ధికి కృషిచేస్తున్న వారికి పురస్కారాలను అందజేశారు. అందులో భాగంగానే దశాబ్ద కాలంగా వివిధ పత్రికలకు వ్యాసాలు, కవితలు రాస్తూ రచయిత గా గుర్తింపు పొందడంతో రఫీని శ్రీశ్రీ కళావేదిక గుర్తించింది. శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ కత్తి మండప్రసాద్, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీభూషణం, కన్వీనర్ డాక్టర్ రాజశేఖర్ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలువురు ప్రముఖులు, రచయితలు, సాహితీవేత్తలు రఫీని అభినందించారు.

రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ క్రీడలో ప్రతిభ



నేనావత్ రవీంద్రనాయక్

ఆత్మకూరురూరల్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ఆత్మకూరు మండలం సంజీవ్ నగర్ తాండాకు చెందిన నేనా వత్ రాం బాలాజినాయక్, లక్ష్మీ బాయి దంపతుల కుమారుడు నేనావత్ రవీంద్రనాయక్ రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్‌లో సత్తాచాటి కాంస్య పతకాన్ని కైవసం చేసుకు న్నాడు. ఆదివారం ఆయన తల్లిదండ్రులు, గిరిజన సంఘం నాయకులు జవహర్ నాయక్, రవి నాయక్, నాగస్వామి నాయక్, రమేష్ నాయక్, మల్లికార్జున నాయక్ మాట్లాడు తూ.. సెప్టెంబర్ 8 నుంచి 13వ తేదీ వరకు ఉత్తరా ఖండ్‌లోని హల్ద్వాణిలో జరిగే జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. బంధువులు, గ్రామస్థులు ఆ విద్యార్థిని అభినందించారు. అనంతరం గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు జవహర్ నాయక్ మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతపు గిరిజన విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొని రాణించడం హర్షించదగ్గ విషయమన్నారు.

ఎమ్మార్సీ భవనం ఎవరికీ పట్టదా..?

● నిర్లక్ష్యం వీడని అధికారులు

కొత్తపల్లి, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన కొత్తపల్లిలో ఎప్పుడో 40 ఏళ్ల క్రితం నిర్మించిన మండల రీసోర్స్ సెంటర్ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుని కూలేందుకు సిద్ధంగా ఉంది. ఈ విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వం మంజూరు చేసే పాఠ్యపుస్తకాలను ఈ భవనంలో ఉంచి భద్రపరిచి ప్రభుత్వ పాఠశాలలకు సరఫరా చేయాల్సి ఉంది. అయితే ఈ భవనం పెచ్చులూడిపోయి శిథిలావస్థకు చేరుకుని ఉరుస్తూ ఉండటంతో వర్షం నీరంతా నిల్వ చేరి పాఠ్య పుస్తకాలు తడిసి ముద్దవుతున్నాయి.

ఈ ఏడాది వర్షాకాలంలో పాఠ్యపుస్తకాలు తడిసిపోతుండటంతో చేసేదేమి లేక మండల విద్యాశాఖ అధికారులు సమీపంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఓ తరగతి గదిలో పుస్తకాలను భద్రపరిచి అక్కడి నుంచే అన్ని పాఠశాలలకు సరఫరా చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎమ్మార్సీ పాత భవనం స్థానంలో నూతన భవనాన్ని నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ విషయమై ఎంఈవో-1 నాగరాజును వివరణ కోరగా.. ఇటీవల రూ.53లక్షల నిధులు మంజూరయ్యాయని, ఉన్నతాధికారులతో చర్చించి నూతన భవనం నిర్మాణం కోసం కృషి చేస్తామన్నారు.



శిథిలావస్థలో కొత్తపల్లి ఎమ్మార్సీ భవనం

నేరాలకు పాల్పడితే భవిష్యత్తు అంధకారం

- కొలిమిగుండ్ల సీఐ రమేష్‌బాబు

కొలిమిగుండ్ల, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి) : ఆవేశంతో, స్వార్థ పూరిత ఆలోచనలతో నేరాలకు పాల్పడితే భవిష్యత్తు అంధకారమవుతుందని కొలిమిగుండ్ల సీఐ రమేష్‌బాబు అన్నారు. ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో వివిధ గ్రామాలకు చెందిన పాత నేరస్థులకు సీఐ కౌన్సెలింగ్ నిర్వహించారు. క్షణికావేశంలో తెలిసో తెలియకో తప్పులు చేసిన వారు తమ ప్రవర్తనను మార్చుకొని శాంతియుత జీవనాన్ని కొనసాగించాలని సీఐ సూచించారు. నేరాలకు పాల్పడటం వలన మీతో పాటు, మీ కుటుంబ సభ్యులు కష్టాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని వివరించారు. సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకొని, ప్రతి ఒక్కరూ శాంతియుతంగా జీవించాలని సీఐ సూచించారు.

కుందూకు వరద ఉధృతి



మల్లేవేముల సమీపంలో ఉధృతంగా ప్రవహిస్తున్న కుందూ

చాగలమర్రి, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రాజోలి ఆనకట్ట వద్ద కుందూనది ఆదివారం 15 వేల క్యూసెక్కుల తో ఉధృతంగా ప్రవహించింది. నీటి ఉధృతి పెరగడంతో ఆన కట్టవద్దగల ఐదు గేట్లను ఎత్తి కడప జిల్లా వైపుగల కుందూ నదికి నీరు విడుదల చేశారు. కేసీ కాలువలో వినాయక నిమజ్జనం సం దర్భంగా ఆనకట్ట నుంచి 200 క్యూసెక్కుల నీరు తగ్గించామని కేసీ కెనాల్ ఏఈ జమాల్‌వలి తెలిపారు. ప్రస్తుతం కేసీ కాలువలో 700 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోందని అన్నారు. వినాయక ఉత్సవాలు పూర్తయ్యాక కేసీ కాలువకు నీటి మట్టం పెంచుతామని, రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు.

గొర్రెల మృతి

ఉయ్యాలవాడ, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): మండలంలోని పడిగెపాడు గ్రామంలో శనివారం రాత్రి గుడిసెకు నిప్పు అంటుకొని రెండు గొర్రెలు మృతి చెందినట్లు మండల పశువైద్యాధికారి పుల్లయ్య ఆదివారం తెలిపారు. గ్రామానికి చెందిన దూదేకుల పు ల్లమ్మ శనివారం రాత్రి గుడిసె వద్ద గొర్రెలకు దోమలు కుట్టకుండా పొగ పెట్టి వెళ్లింది. కొద్ది సేపటి తరువాత ఆ నిప్పు గుడిసెకు అంటుకుంది. వారు వెంటనే గుర్తించి గుడిసెలో ఉన్న 13 గొర్రెలను కాపాడారు. మరో రెండు గొర్రెలను బయటకు తీయలేకపోవడంతో మంటల్లో కాలిపోయి అక్కడికక్కడే మృతి చెం దాయి. వీటి విలువ రూ. 40 వేలు ఉంటుందని ఆయన తెలిపారు.

ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు: ఆర్డీవో



తహసీల్దార్ దంపతులను సన్మానిస్తున్న ఆర్డీవో విశ్వనాథ్

రుద్రవరం, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ ఉద్యోగికి పదవీవిరమణ తప్పదని ఆర్డీవో విశ్వనాథ్ అన్నారు. ఆదివారం రుద్రవరం తహసీల్దారు మల్లికార్జునరావు పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా మల్లికార్జున, విజయభాను దంపతులను ఆర్డీవో, ప్రముఖులు పూలమాలలు, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన మల్లికార్జునరావు మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాలోని పత్తికొండలో జూనియర్ అసిస్టెంటుగా రెవెన్యూశాఖలో 35ఏళ్లక్రితం విధులు ప్రారంభించానన్నారు. సుదీర్ఘకాలం రుద్రవరంలోనే పనిచేశామన్నారు. రైతులకు అందుబాటులో ఉండి సత్వరం సమస్యలు పరిష్కరించామన్నారు. కార్యాలయం నుంచి తహసీల్దార్ దంపతులను కన్యకాపరమేశ్వరి కల్యాణ మండపం వరకు మేళతాళాలతో ఊరేగించారు. కార్యక్రమంలో గోస్పాడు తహసీల్దారు షేక్ మొద్దీన్, డిప్యూటీ తహసీల్దారు చంద్రశేఖరయ్య, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

మరో విద్యుత్ పోరాటానికి సిద్ధం కావాలి



మాట్లాడుతున్న రమేష్ కుమార్

డోన్ రూరల్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): మరో విద్యుత్ పోరాటానికి సిద్ధం కావాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని ఎన్జీవోస్ హోంలో పట్టణ కార్యదర్శి నక్కి శ్రీకాంత్ అధ్యక్షతన డోన్, ప్యాపిలి, బేతంచెర్ల, బనగానపల్లె మండలాల పార్టీ కార్యదర్శుల వర్క్‌షాప్ నిర్వహించారు. సమావేశంలో రమేష్ కుమార్ మాట్లాడుతూ విద్యుత్ స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా పోరాడేందుకు ప్రజలను సమాయాత్తం చేయాలని సూచించారు. సమావేశంలో సీపీఎం నాయకులు ఎల్లయ్య, సుబ్బరాయుడు, రామాంజనేయులు, భాస్కర్ రెడ్డి, శివరాం, చిన్నరెహిమాన్, నాగమద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

పెచ్చులూడుతున్న పశువైద్య భవనం పైకప్పు



పెచ్చులూడిన పైకప్పు

చాగలమర్రి, ఆగస్టు 31 (ఆంధ్ర జ్యోతి): మండల కేంద్రంలోని పశువైద్య భవనం ప్రమాదకరంగా మారింది. ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో భవనం లోపల పైకప్పు పెచ్చులూడి కిందపడుతున్నాయి. దీంతో విధులు నిర్వహించే పశువైద్యాధికారులు, సిబ్బంది ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతోందనని ఆందోళన చెందుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి ప్రమాదం జరుగకముందే భవనం మరమ్మతులు చేయాలని రైతులు, సిబ్బంది కోరుతున్నారు.

నందవరం ఆలయాభివృద్ధికి విరాళం

బనగానపల్లె, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): మండలంలోని నందవరం చౌడేశ్వరీమాత ఆలయాభివృదికి భక్తులు విరాళం ఇచ్చారు. కడప జిల్లా కొర్రపాటిపల్లె గ్రామానికి చెందిన బాలబత్తుని ఆంజనేయులు, అల్లూరమ్మ దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం రూ. 25వేల నగదు ఆలయ కమిటీ చైర్మన్ పీవీ. కు మార్ రెడ్డికి అందించారు. కార్యక్రమంలో ఆలయ పూజారులు, సిబ్బంది పాల్గొన్నారు.



డోన్‌లో నిమజ్జనానికి
వినాయకుడి విగ్రహాన్ని లారీలోకి ఎక్కిస్తున్న భక్తులు



చాగలమర్రిలో గణనాథులతో
గ్రామోత్సవం చేస్తున్న కమిటీ సభ్యులు



కోవెలకుంట్లలో నిమజ్జనానికి ఊరేగింపుగా
తరలివెళ్తున్న బొజ్జ గణపయ్య



ఆళ్లగడ్డలో నిమజ్జనానికి తరలివెళ్తున్న వినాయక విగ్రహాలు



సంజామలలో గ్రామోత్సవం..

గణనాథుడికి వీడ్కోలు

- యువకుల కేరింతలు, నృత్యాలు
- ఆకట్టుకున్న కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలు
- పురవీధుల్లో ఊరేగింపులు
- ఘనంగా ఏకదంతుడి నిమజ్జనం
- పోలీసుల భారీ బందోబస్తు

బనగానపల్లె/ చాగలమర్రి/కోవెలకుంట్ల/డోన్ రూరల్/ సంజామల/ఆళ్లగడ్డ, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): బనగానపల్లె, డోన్, ఆళ్లగడ్డ నియోజకవర్గాల్లోని మండలాల్లో భక్తులతో ఐదు రోజులుగా విశేష పూజలందుకున్న విఘ్నేశ్వరుడు ఆదివారం అంగరంగ వైభవంగా నిమజ్జనానికి తరలివెళ్లారు. ఉదయం నుంచే మండపాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పలు మండపాల వద్ద చిన్నారుల, మహిళల సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటలు నిర్వహించారు. ప్రత్యేక వాహనాలు, ట్రాక్టర్లను అలంకరించి వినాయకులను కూర్చోబెట్టి ఊరేగింపుకు తరలించారు. యువకుల కేరింతలు, నృత్యాలు మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ స్వామివారిని పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. చెరువులు, నదులకు తరలించి గంగ ఒడిలో గణనాథులను నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా సీఐలు, ఎస్‌ఐలు, బందోబస్తు నిర్వహించారు. వేడుకలు ప్రశాంతంగా జరుగడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.



కోవెలకుంట్లలో ..



బనగానపల్లెలో చిత్రదుర్గం కళాకారుల విన్యాసం



చాగలమర్రి: బందోబస్తులో
మైదుకూరు డీఎస్పీ రాజేంద్రప్రసాద్



ఆళ్లగడ్డ, బనగానపల్లెలో అన్నదానం చేస్తున్న నిర్వాహకులు



బనగానపల్లెలో ..



బనగానపల్లె: నృత్యం చేస్తున్న యువకులు



డోన్‌లో ..



చాలమర్రిలో కోలాట ఆడుతున్న మహిళలు



బనగానపల్లెలో ..



కోవెలకుంట్ల: నృత్యం చేస్తున్న యువకులు



బేతంచెర్ల: వాసవి గణేశ్ మిత్ర మండలి
ఆధ్వర్యంలో దేవతామూర్తుల వేషధారణలో భక్తులు

గణేశుడి ఆశీస్సులు ఉండాలి

- టీడీపీ నాయకురాలు బీసీ ఇందిరమ్మ

బనగానపల్లె, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరిపై గణేశుడి ఆశీస్సులు ఉండాలని టీడీపీ నాయకురాలు బీసీ ఇందిరమ్మ అన్నారు. పట్టణంలో ఐదురోజుల పాటు పూజలందుకున్న వినాయక విగ్రహాలను మండలంలోని క్రైప చెరువులో నిమజ్జనం చేశారు. ముందుగా టీడీపీ నాయకురాలు బీసీ ఇందిరమ్మ నిమజ్జనం అయ్యే తొలి వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. క్రేన్ ద్వారా గణేశ్ విగ్రహాన్ని క్రైప చెర్వులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో కేంద్ర గణేశ్ ఉత్సవ కమిటీ గౌరవ సలహాదారు టంగుటూరు శ్రీనయ్య, అధ్యక్షుడు మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ ఇందిరమ్మ మాట్లాడుతూ మొదటి సారి నిమజ్జనం వేడుకల్లో పాల్గొన్నట్లు తెలిపారు. పర్యావరణ రక్షణలో తన పిలుపునకు స్పందించి పట్టణ ప్రజలు తొలిసారిగా మట్టితో తయారు చేసిన వంద విగ్రహాలను నిమజ్జనం చేయడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఇందుకు పట్టణ ప్రజలకు ఆమె ధన్యవాదాలు



క్రైప చెరువు వద్ద గణేశుడికి పూజలు చేస్తున్న
టీడీపీ నాయకురాలు బీసీ ఇందిరమ్మ

తెలిపారు ప్రజల సహకారంతో ఉత్సవాలు విజయవంతం అయ్యాయని సీఐలు ప్రవీణ్‌కుమార్, మంజునాథ్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో టీచర్ నాగరాజు, కోడినగేశ్ నాగేంద్రదారెడ్డి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పశువైద్యాధికారిని నియమించాలి



జలదుర్గం పశువైద్యశాల ఎదుట ఆందోళన చేస్తున్న రైతులు

ప్యాపిలి, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి) : పశువైద్యాధికారిని నియమించాలని పాడిరైతులు డిమాండ్ చేశారు. ఆదివారం ఆవాజ్ కమిటీ, సీఐటీయూ ఆధ్వర్యంలో మండలంలోని జలదుర్గం పశువైద్యశాల ఎదుట రైతులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఆవాజ్ కమిటీ నాయకులు రసూల్ మాట్లాడుతూ ఆసుపత్రిలో ఆరునెలలుగా వైద్యుల పోస్టు ఖాళీగా ఉందన్నారు. దీంతో వైద్యం లేక పశువులు మృత్యువాత పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఆసుపత్రిలో పశువైద్యాధికారిని నియమించాలని, లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని పాడిరైతులు హెచ్చరించారు. కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

మహిళలకు వరం.. ఉచిత బస్సు ప్రయాణం

చాగలమర్రి, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు వరంలాంటిదని దూదెకుల సంఘం మండల అధ్యక్షుడు మహబూబ్‌బాషా అన్నారు. ఆదివారం బీసీ సంఘ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం సూపర్-6 పథకాలను అమలు చేసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట నిలుపుకున్నారని అన్నారు. రాష్ట్రాభివృద్ధికి అనేక పరిశ్రమలను, యువకులకు స్వయం ఉపాధి పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. దూదెకుల నూర్‌బాష సంక్షేమం టీడీపీతోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో నూర్ బాష సంఘ సభ్యులు పాల్గొన్నారు.

రేపు రక్తదాన శిబిరం

డోన్ రూరల్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జన్మదినం సందర్భంగా మంగళవారం పట్టణంలోని సాయి ఫంక్షన్ హాల్‌లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు జనసేన నియోజకవర్గ నాయకుడు ఆలా మోహన్ రెడ్డి తెలిపారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంగళవారం ఉదయం పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు వివరించారు. అనంతరం పలు కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు. అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు.

ఎమ్మెల్యే హామీపై హర్షం

డోన్ రూరల్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): వెంకటనాయునిపల్లె గ్రామానికి హంద్రీనీవా ద్వారా నీరు మంచినీటి పథకానికి అందిస్తామని ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి ఇచ్చిన హామీపై టీడీపీ నాయకులు, డోన్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సీలం భాస్కర్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ ఇటీవల ఎమ్మెల్యే కోట్ల గ్రామాన్ని సందర్శించి గ్రామంలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం హంద్రీనీవా నీటి సరఫరా విషయంపై అధికారులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే ఇచ్చిన హామీపై ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



చాగలమర్రిలో లడ్డూ దక్కించుకున్న సావిత్రమ్మ దంపతులు

పోటాపోటీగా లడ్డూ వేలాలు

చాగలమర్రి, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆయా మండపాల వద్ద వినాయకుడి లడ్డూ వేలం వేశారు. భక్తులు లడ్డూను దక్కించుకునేందుకు పోటీ పడ్డారు. చిన్నవంగలి గ్రామంలో నాగూర్ స్వామి సమీపం మండపంలో కొలువుదీరిన గణేశుడి లడ్డూను నిర్వాహకులు వేలం వేశారు. పలువురు పోటీ పడ్డారు. శీలం రామకేశ్వరరెడ్డి రూ.1.80 లక్షలకు లడ్డూను దక్కించుకున్నారు. ఈ ఏడాది అధిక ధర పలకడంతో కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. బావిదగ్గర గల మండపంలో కొలువుదీరిన గణేశుడి లడ్డూ వేలంలో శీలం శ్రీరామిరెడ్డి రూ.1.10 లక్షలు, వెంకటమోహన్‌రెడ్డి రూ.51 వేలకు దక్కించుకున్నారు. చాగలమర్రి గ్రామంలోని న్యూ బిల్డింగ్స్ వీధిలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపంలో అంబటి రాజశేఖర్‌రెడ్డి, సావిత్రమ్మ దంపతులు రూ.60,200లకు లడ్డూ దక్కించుకున్నారు. కలశం శంబు రూ.25,200 డ్రైవర్ సురేంద్రబాబు కైవసం చేసుకున్నారు. వినాయక బొడ్డు పండును జెట్టి కుమార్ రూ.10,100 దక్కించుకున్నారు. వేలందారులను కమిటీ సభ్యులు జ్ఞాపికలతో సన్మానించారు. కార్యక్రమంలో మహిళలు, యువకులు పాల్గొన్నారు.

కృష్ణానగర్‌లో ..

డోన్ రూరల్: పట్టణంలోని కృష్ణానగర్‌లో గణేశ్ నిమజ్జన ఉత్సవాల సందర్భంగా లడ్డూ వేలం కమలాపురం సర్పంచ్ రేగటి అర్జున్ రెడ్డి సమక్షంలో నిర్వహించారు. వేలంలో కృష్ణానగర్‌కు చెందిన రమేష్‌రెడ్డి రూ.1.60 లక్షలకు లడ్డూను దక్కించుకున్నారు. స్వామి వారి పట్టువస్త్రాలను శివరామిరెడ్డి అనే భక్తుడు దక్కించుకున్నారు.



డోన్: లడ్డూను దక్కించుకున్న భక్తుడు రమేష్ రెడ్డి